ప్రజారోగ్యాన్ని కాపాడడమే ప్రభుత్వ లక్ష్యం

చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు



మొగల్తూరు: పడమటిపాలెంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు



పాలకొల్లు అర్బన్: అరట్లకట్టలో పౌష్టికాహారాన్ని రుచిచూస్తున్న గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

మొగల్తూరు: రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరికీ సంపూర్ణ ఆరోగ్యం అందించే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్, స్థానిక ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మొగల్తూరు-2 పడమటిపాలెం గ్రామ సచివాలయం వద్ద బుధవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పడమటిపాలెం సచివాయం పరిధిలో 1,178 కుటుంబాలు ఉండగా వైద్య సిబ్బంది ఇంటింటికీ వచ్చి వైద్య పరీక్షలు చేసి 880 మందికి వివిధ లోపాలను గుర్తించి కూపన్లు ఇచ్చారు. వారందరికీ ఈ శిబిరంలో పరీక్షలు చేశారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాపూజీ, వైస్ ఎంపీపీ కై ల సుబ్బారావు, కవురు సీతామహాలక్ష్మి, గ్రామ సర్పంచ్ పడవల మేరీ సత్యనారాయణ, నాయకులు కర్రి ఏసుబాబు, మోటుపల్లి రామ్మోహనరావు, తన్నీడి గిరి, నర్సింహారావు, దూసనపూడి దొరబాబు, అంద్రాజు చల్లారావు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణేశ్వరంలో..

నరసాపురం రూరల్: ప్రజలంతా పూర్తి ఆరోగ్యంతో సుభిక్షంగా ఉండాలనే ఉద్దేశ్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్లి మరీ వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారని ని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. నరసాపురం మండలం లక్ష్మణేశ్వరం గ్రామ సచివాలయం వద్ద బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వైద్య సేవలు పొందిన వారికి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న, మార్కెట్‌యార్డు చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జెడ్పీటీసీ సభ్యుడు బొక్కా రాధాకృష్ణ, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్‌నాయుడు, సర్పంచ్ తిరుమాని వెంకట్రాజు, ఎంపీటీసీ సభ్యుడు కోలపర్తి రామకృష్ణ, నాయకులు అంద్రాజు చల్లారావు, పరసా శ్రీను, గోగులమండ సుగుణరావు, ముద్దాల సురేష్, వెన్నా మురళి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి వ్యక్తి ఆరోగ్యానికి సీఎం జగన్ రక్ష

పాలకొల్లు అర్బన్: ప్రతి వ్యక్తి ఆరోగ్యానికి రక్షణ కవచంలా నిలవాలనే లక్ష్యంతో సీఎం జగన్ జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టి వైద్య నిపుణులను గ్రామాల్లోకి పంపించి వైద్య సేవలు అందిస్తున్నారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. మండలంలోని అరట్లకట్టలో బుధవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్షా ప్రత్యేక వైద్య శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రోగులు



యలమంచిలి: బాడవలో లబ్ధిదారులకు కార్డులను అందిస్తున్న వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోకవర్గ ఇన్‌చార్జి గుడాల (గోపి)



పెనుమంట్ర: నత్తారామేశ్వరంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో రోగులకు ఓపీ కార్డులను అందిస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు గౌరీ సుభాషిణి



పెనుమంట్ర: నత్తారామేశ్వరంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ కర్రి వెంకట నారాయణరెడ్డి

ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి వేలకు వేలు ఖర్చు చేసి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే శిబిరంలో గుర్తించిన వారికి కళ్లజోళ్లు ఉచితంగా అందజేశారు. మెడికల్ ఆఫీసర్లు డా. అద్దాల ప్రతాప్‌కుమార్, డా. సుధీర్, డా.లీనాసుప్రియ, డా.నవ్యజీవన్‌లు 264 మంది రోగులను పరీక్షించారు. వీరిలో 15 మందికి ఆరోగ్యశ్రీలో శస్త్రచికిత్సలు కోసం సిఫార్సు చేశారు. అలాగే కంటి పరీక్షలకు సంబంధించి 69 మందిని పరీక్షించారు. వీరిలో 19 మందికి కేటరాక్ట్ శస్త్ర చికిత్సలు, కళ్ల జోళ్లు అందించడానికి చర్యలు తీసుకున్నారు. ఈ శిబిరంలో జొన్న పిండితో అప్పడాలు, జంతికలు, కారప్పూస,రాగి పిండితో లడ్డూలు, చపాతీలు, రాగిజావ, బొప్పాయి, కేరట్‌తో హల్వా, అటుకుల లడ్డు, జొన్న లడ్డు, సజ్జలు లడ్డు, బాలామృతంతో లడ్డు, కేక్, వేరుసెనగ ఉండలు, నువ్వుల ఉండలు, మొలకెత్తిన విత్తనాలు, ములగాకు పాకోడి, సజ్జలు, రాగులు, కొర్రలు, అవిసెలు, బొబ్బర్లు, సెనగలు, మినుములు, బెల్లం, కోడిగుడ్లు, కమలాలు, కేరట్, బొప్పాయి, నారింజ, నిమ్మ, జామ, ఆకుకూరలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రుద్రరాజు శ్రీనివాసరాజు, టీటీడీ పాలక మండలి సభ్యులు మేకా శేషుబాబు, ఎంపీపీ చిట్టూరి కనకలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు నడపన గోవిందరాజుల నాయుడు, దెందులూరు పార్టీ పరిశీలకుడు యడ్ల తాతాజీ, ఎంపీటీసీ చింతపల్లి సాయిబాబు, ఉప సర్పంచ్ భారతి, సొసైటీ అధ్యక్షుడు ముదునూరి సూర్యనారాయణరాజు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎం మైఖేల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

యలమంచిలిలో..

యలమంచిలి: ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. పాలకొల్లు నియోజకవర్గంలోని బాడవ గ్రామంలో బుధవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా ఆరోగ్యంగా జీవించాలనే జగనన్న రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారన్నారు. బాడవ గ్రామంలో డాక్టర్ వర్ధనపు సుభాష్‌చంద్ర స్వరూప్, డాక్టర్ శీలం సతీష్, డాక్టర్ కేవీ రామకృష్ణ, డాక్టర్ ఆర్ సంతోషకుమార్ తదితరులు 416 మందికి వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు అందజేశారు. కళ్లు, గుండె, ఎముకుల సమస్యలతో ఇబ్బంది పడుతున్న ఐదుగురిని ఉన్నత వైద్యం నిమిత్తం రిఫర్ చేశారు. కార్యక్రమంలో దెందులూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ పరిశీలకులు యడ్ల తాతాజీ, ఎంపీపీ రావూరి వెంకటరమణ బుజ్జి, పార్టీ మండల కన్వీనర్ పాతూరి బుచ్చిరాజు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ ఇలపకుర్తి లక్ష్మి, సర్పంచ్ రాయి వెంకట కనకదుర్గ, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఇనుకొండ చిన్న సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ రావూరి రామకృష్ణ, పార్టీ నాయకులు ఇలపకుర్తి నరసింహారావు, వినుకొండ రవి, గవర చంద్రరావు, గెల్లు గణపతి, ఇంటి గంగాధరరావు, రాయి కృష్ణ, కూనా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం

పెనుగొండ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల ఆరోగ్యానికి అండగా నిలవడానికి ప్రారంభించిన జగనన్న ఆరోగ్య సురక్ష పేదల పాలిట వరం లాంటిదని పెనుగొండ మండల వైస్ ఎంపీపీ తోలేటి శ్రీను అన్నారు. మండలంలోని కొఠాలపర్రులో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్షను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఇబ్బందులు పడకుండా వారి ఇంటి ముందుకే వైద్యాన్ని అందించడానికి వినూత్నంగా దేశానికే దిక్సూచిగా జగనన్న ఆరోగ్య సురక్షను ప్రారంభించారన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కాకిలేటి బాపిరాజు, పట్టణ అధ్యక్షుడు దివి గణపతి తదితరులు పాల్గొన్నారు.

అందరికి ఉచిత ఆరోగ్య సేవలే లక్ష్యం

పెనుమంట్ర: గ్రామాల్లో ప్రతీ ఒక్కరిని ఆరోగ్యవంతులుగా చేయాలనేలక్ష్యంతో జగనన్న ప్రభుత్వం డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచిత వైద్యసేవలు అందించేందుకు గ్రామాలలో జగనన్న ఆరోగ్య సురక్ష పేరుతో ఉచిత వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నారని, ఈ అవకాశాలను ఆయా గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పెనుమంట్ర ఎంపీపీ కర్రి వెంకట నారాయణరెడ్డి అన్నారు. బుధవారం నత్తారామేశ్వరం గ్రామ పంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్యసురక్ష ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌హన్‌రెడ్డి ప్రభుత్వం వైద్య విధానంలో అనేక మార్పులు తీసుకువచ్చి ఇంటివద్దకే వైద్య సేవలు అందిస్తున్నారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా వైద్యశిబిరంలో వివిధ సేవల విభాగాలను ప్రారంభించారు. నత్తారామేశ్వరం గ్రామంలోని జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి 1350 మందికి టోకెన్‌లు అందజేయగా 511 మంది వైద్యపరీక్షలు నిర్వహించారని ఎంపీడీఓ పి.పద్మశ్రీ తెలిపారు. ఈ కార్యక్రమాలలో నత్తారామేశ్వరం, గరువు సర్పంచ్‌లు వెలగల ధర్మారెడ్డి, ముదునూరి నాగరాజు అధ్యక్షత వహించారు. పెనుగొండ ఏఎంసీ ఛైర్ పర్సన్ వి వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి, విద్య మౌలిక వసతుల కార్పొరేషన్ డైరెక్టర్ కొవ్వూరి వేణుమాధవరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కర్రి రామలింగేశ్వరరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కర్రి రామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు తమనంపూడి అయ్యప్పరెడ్డి, మహిళా కమిటీ అధ్యక్షురాలు కర్రి హిమబిందు, తదితరులు పాల్గొన్నారు.

దూరప్రాంతాలకు వెళ్లి పింఛన్ల అందజేత

నరసాపురం రూరల్: మండలంలోని మల్లవరం గ్రామానికి చెందిన కుక్కల నాగేశ్వరరావు అనారోగ్యంతో బాధపడుతూ భీమవరం మండలం అనాకోడేరు గ్రామంలో తనకుమారుని ఇంటివద్ద ఉంటున్నాడు. అయితే బాధితుడు పింఛన్ తీసుకునేందుకు రాకపోవడంతో వలంటీర్ చారాబత్తుల రోదే బుధవారం అనాకోడేరు వెళ్లి నాగేశ్వరరావుకు పింఛన్ అందజేసింది. దీంతో పింఛన్ నాగేశ్వరరావుతోపాటు వారి కుటుంబ సభ్యులు వలంటీర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

యలమంచిలిలో..

యలమంచిలి: అడవిపాలెం గ్రామానికి చెందిన సాధనాల సీతారత్నం అనారోగ్యంతో బాధపడుతూ పెనుగొండ మండలం ఇలపర్రులో ఆమె కుమార్తె ఇంటి వద్ద ఉంటూ చికిత్స పొందుతుంది. ఆమెకు పింఛన్ ఇవ్వడానికి అడవిపాలెం సచివాలయంలో సోషల్ వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న మల్లుల వెంకటరమణ బుధవారం ఇలపర్రు వెళ్లి సీతారత్నానికి పింఛన్ అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరమణను ఎంపీడీఓ చివటం త్రిశూలపాణి అభినందించగా సీతారత్నం కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



నరసాపురం రూరల్: అనాకోడేరులుఓ పింఛన్ అందజేస్తున్న వలంటీర్ చారాబత్తుల రోదే



యలమంచిలి: ఇలపర్రులో సాధనాల సీతారత్నానికి పింఛన్ అందజేస్తున్న మల్లుల వెంకటరమణ

రాష్ట్ర వాలీబాల్ జట్టుకు కొడమంచిలి విద్యార్థి

పెనుగొండ: రాష్ట్ర స్థాయి వాలీబాల్ జట్టుకు కొడమంచిలి ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి పులిదిండి సురేష్ కుమార్ ఎంపికైనట్లు పాఠశాల పీడీ చిరంజీవి తెలిపారు. బుధవారం పాఠశాలలో విద్యార్థిని అభినందించారు. సెప్టెంబర్‌లో పెద తాడేపల్లిలో భారతీయ విద్యాభవన్స్‌లో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా వాలీ బాల్ సెలక్షన్స్‌లో అండగర్ 14 విభాగంలో రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికయ్యారని వివరించారు. ప్రతీ సంవత్సరం పాఠశాలను వాలీబాల్ జట్టుకు కొడమంచిలి నుంచి క్రీడాకారులు ఎంపిక కావడం గర్వకారణమని ఆచంట మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్ అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రమణారావు, పోలిశెట్టి వనమరాజు పాల్గొన్నారు.



కొడమంచిలి స్కూలు సురేష్‌ను అభినందిస్తున్న ఉపాధ్యాయులు, నాయకులు

బస్‌షెల్టర్ నిర్మించడం అభినందనీయం

పెనుమంట్ర: మార్టేరు సెంటర్‌లో భారతీయ విద్యాభవన్స్ సహకారంతో తమ సొంత నిధులు సైతం వెచ్చించి సెంటర్‌లో ప్రయాణికులకు అధునాత సౌకర్యాలతో మూడు బస్ షెల్టర్‌లను నిర్మించి వైఎస్సార్ సెంటర్‌కు నూతనశోభను తీసుకురావడంతో మాజీ మంత్రి స్థానిక శాసన సభ్యుడు చెరకువాడ శ్రీరంగనాథరాజు గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో సర్పంచ్ మట్టాకుమారిరాము, ఉపసర్పంచ్ కర్రి వేణుబాబు, ఆధ్వర్యంలో మండలస్థాయి నాయకులు గ్రామస్థులతో కలిసి కృతజ్ఞతా సభను నిర్వహించారు. బుధవారం గ్రామ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు చిర్ల సత్యనారాయణరెడ్డి గ్రామ ఎంపీటీసీ సభ్యుడు కర్రి అనురాధ,గుడిమెట్ల లక్ష్మణరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ సమన్వయ కమిటి సభ్యులు మరో కృతజ్ఞతాపూర్వక సభను నిర్వహించి శ్రీరంగనాథరాజు చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు.



మార్టేరు సెంటర్‌లో కృతజ్ఞతాపూర్వక సభను నిర్వహిస్తున్న నాయకులు

ఎంపీపీ పెద్దకు సత్కారం



ఎంపీపీ పెద్దను సత్కరిస్తున్న ఇందిరా శాంతినగర్ వాసులు

పెనుగొండ: స్థానిక ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు(పెద్ద)ను పెనుగొండ ఇందిర శాంతినగర్ వాసులు సత్కరించారు. ఇందిరా శాంతినగర్‌లో డ్రెయినేజీ నిర్మాణానికి, రహదారి నిర్మాణ పనులు ప్రారంభించినందుకు బుధవారం ఆయా ప్రాంతాల వాసులు ఎంపీడీఓ కార్యాలయంలో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఏళ్ల తరబడి డ్రెయినేజీ సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని, ఇచ్చిన హామీ మేరకు మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు కృషితో నిధులు అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

వరిచేల పరిశీలన

యలమంచిలి: మార్టేరు వరి పరిశోధన సంస్థ, ఉండి కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు బుధవారం మండలంలోని గుంపర్రు, కాంబొట్లపాలెం గ్రామాలలో పర్యటించారు. రైతులు సాగు చేసిన ఎంటీయూ 1232, ఎంటీయూ 1212, ఎంటీయూ 1310 పంటలను పరిశీలించి రైతుల అనుభవాలను తెలుసుకున్నారు. ఈ విత్తనాలు తెగుళ్లకు, వరద ముంపునకు బాగా తట్టుకుంటాయని చెప్పారు. వరి చేలను డాక్టర్ భరతలక్ష్మి, డాక్టర్ వై శ్రీనివాసరావు, డాక్టర్ వై సతీష్, డాక్టర్ ఎస్ మల్లిఖార్జునరావు, డాక్టర్ ఎ రాజేష్ పరిశీలించారు. కార్యక్రమంలో రైతులు జడ్డు బదరీనారాయణ, గణపాబత్తుల ఏసుబాబు, కొలుకులూరి రామకృష్ణ, డి.చక్రవర్తి, సీహెచ్ ఏడుకొండలు పాల్గొన్నారు.



గుంపర్రులో వరి పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

కళాకారులకు గుర్తింపు కార్డులు

సాక్షి, భీమవరం: రంగస్థల కళాకారులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే గుర్తింపు కార్డులకు జిల్లాలోని కళాకారులందరూ దరఖాస్తు చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సీతారాంప్రసాద్ కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్య మండలి ఆధ్వర్యంలో కళాకారుల దరఖాస్తులు పూర్తి చేసి అధికారులకు అందించే కార్యక్రమం చేపట్టామని అర్హులందరూ ఆధార్ కార్డు జిరాక్స్, ఆధార్‌కు అనుసంధానమైన ఫోన్ నంబరు, బ్లడ్ గ్రూపు, ఈ మెయిల్ ఐడీ, ప్రదర్శనల ఫొటో, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో తీసుకుని భీమవరంలోని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో 5వ తేదీ సంప్రదించవచ్చన్నారు. దరఖాస్తులను సమాచార శాఖకు ఈ నెల 7 లోపు అందజేయాలని సీతారాంప్రసాద్ తెలిపారు.

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు రాట పూజ

ఆకివీడు: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా స్థానిక మాదివాడలో శ్రీ కృష్ణదేవరాయ యూత్ ఆధ్వర్యంలో 14వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం రాట పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా నగర పంచాయతీ వైస్‌చైర్మన్ పుప్పాల పండు మాట్లాడుతూ కనకదుర్గమ్మ ఆశీస్సులతో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్ని యువత వైభవంగా నిర్వహిస్తుందని చెప్పారు. మాజీ ఎంపీటీసీ అంబటి రమేష్ మాట్లాడుతూ ఉత్సవాలు జరిగే ప్రాంతంలో గతంలో ఉన్న స్థల వివాదాన్ని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్.నర్సింహారాజు పరిష్కరించి ఉత్సవాల ఏర్పాటుకు సహకరించారని చెప్పారు. ఈ సందర్భంగా పీవీఎల్‌కు కృష్ణదేవరాయ యూత్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు మోటుపల్లి రామాంజనేయులు, బుద్దన శ్రీను, పెరికల మంగయ్య నాయుడు, తోట సురేష్, రామకృష్ణ, సుంకర శ్రీను, అత్తిలి శ్రీను, కేశిరెడ్డి శ్రీను, కోడేటి వాసు, సత్తినేటి మణికంఠ, ప్రసాద్, తేజ పాల్గొన్నారు.

నేడు రెండు గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష

పాలకొల్లు అర్బన్: మండలంలోని బల్లిపాడులో జగనన్న ఆరోగ్య సురక్షా ప్రత్యేక వైద్య శిబిరం గురువారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సంగాని వెంకటేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) వైద్య శిబిరాన్ని సందర్శిస్తారన్నారు. ఇంటింటా ర్వేలో ఆరోగ్య సిబ్బంది గుర్తించిన రోగులు ప్రత్యేక వైద్యశిబిరంలో వైద్య నిపుణులతో పరీక్షలు చేయించుకోవాలని ఆయన కోరారు.

మార్టేరులో..

పెనుమంట్ర: మండలంలోని మార్టేరులో ఉన్న వాసంతీదేవి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహిస్తారని సర్పంచ్ మట్టా కుమారి రాము బుధవారం విలేకరులకు తెలిపారు. వైద్యశిబిరాన్ని గురువారం ఉదయం 11 గంటలకు మాజీ మంత్రి స్థానిక శాసన సభ్యుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు ప్రారంభిస్తారని, ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

బాలికలకు రక్షణ కల్పించాలని వినతి

సాక్షి, భీమవరం: బాలికలపై జరుగుతున్న హత్యాచారాలను ఖండిస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో బుధవారం భీమవరంలో ర్యాలీ నిర్వహించి అనంతరం డీఎస్పీ బండారు శ్రీనాథ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నగర మహిళా కో-కన్వీనర్ మందా పరమగీత, జిల్లా కన్వీనర్ కాయితడిన్ను చందు మాట్లాడుతూ ఇటీవల అనేక మంది బాలికలపై హత్యాచారాలు పెరిగాయి. ఆయా కేసుల్లో నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వ కళాశాలలు, పాఠశాల వద్ద దిశా పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలని, బాలికలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.



భీమవరంలో డీఎస్పీ శ్రీనాథ్‌కు వినతిపత్రం అందిస్తున్న ఏబీవీపీ నాయకులు

కోడి పందేలపై దాడి

భీమవరం అర్బన్: భీమవరం రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం రూరల్ సీఐ వై. సత్యకిషోర్ నాగిడిపాలెం శివారులో కోడి పందేలు ఆడుతున్నారన్న సమాచారం అందడంతో తన సిబ్బందితో కలిసి దాడి చేసి 8 మంది జూదరునలు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.9,190 నగదు, 4 కోడి పుంజులు, 8 సెల్ ఫోన్లు, 6 మోటార్ సైకిళ్లు, 2 కోడి కత్తులు స్వాధీనం చేసుకున్నారు. రూరల్ ఎస్సై బి. మోహన్‌రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

క్లుప్తంగా

నేడు సామూహిక ఎలుకల నివారణ

పోడూరు: సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా గురువారం మండల వ్యాప్తంగా అన్ని రైతు భరోసా కేంద్రాల వద్ద రైతులకు ఉచితంగా ఎలుకల మందు పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయాధికారి జి.సత్యనారాయణ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మందును చిన్న చిన్న పొట్లాలుగా చుట్టి ఎలుక కన్నాల్లో ఉంచి మట్టితో మూసివేయాలని తెలిపారు. చిన్నపిల్లలకు, పశువులకు, పక్షులకు మందును దూరంగా ఉంచాలన్నారు. మండలవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని రైతులంతా విజయవంతం చేయాలని కోరారు.

ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్ వితరణ

పాలకొల్లు సెంట్రల్: పట్టణంలో అనారోగ్యంతో బాధపడుతున్న ఓ బాధితుడికి మానవత సేవా సంస్థ సభ్యులు ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్ అందజేశారు. బుధవారం మానవత అధ్యక్షులు ముత్యాల శ్రీనివాసు మాట్లాడుతూ పట్టణంలోని బంగారు వారి చెరువుగట్టు ప్రాంతానికి చెందిన జమ్ము సాయి అనే వ్యక్తికి ఊపిరితిత్తుల సమస్య ఉండడంతో నిత్యం ఆక్సిజన్ అవసరమని వైద్యులు సూచించారు. అతని ఆరోగ్య సమస్య తమ దృష్టికి తీసుకురాగా సంస్థ సభ్యులైన బోళ్ల శ్రీనివాసరావు స్పందించి ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ సభ్యులు ముత్యాల రామారావు, రేపూరి సూర్యనారాయణ, విన్నకోట వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన



సీసీ రోడ్డు పనులు పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్

నరసాపురం: పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి నాణ్యతతో జరిగేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావులు అధికారులను ఆదేశించారు. బుధవారం పట్టణంలోని 2వ వార్డులో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.22 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి పనులు నాణ్యతతో సకాలంలో పూర్తయ్యేలా కాంట్రాక్టర్ పని చేయాలన్నారు. అధికారులు పనులు నిరంతరం పర్యవేక్షించాలని చెప్పారు. పనుల్లో ఏమైనా లోటుపాట్లు ఉంటే సరిదిద్దాలన్నారు. పట్టణంలో అన్ని వార్డుల్లో ప్రాధాన్యతాక్రమాన్ని అనుసరించి రోడ్డు పనులు చేపడుతున్నట్లు వివరించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



దొంగరావిపాలెంలో జుత్తిగ భవాని చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంబీసీ చైర్మన్ వీరన్న

పెనుగొండ: స్థానిక ఏఎంసీ డైరెక్టరు జుత్తిగ బాలయ్య కుటుంబాన్ని ఎంబీసీ చైర్మన్ పెండ్ర వీరన్న పరామర్శించారు. బాలయ్య సతీమణి భవానీ ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు. బుధవారం బాలయ్య కుటుంబాన్ని పెండ్ర వీరన్న పరామర్శించి భవాని చిత్రపట్టం వద్ద ఘనంగా నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు(పెద్ద), సోమరాజు చెరువు సర్పంచ్ దంపనబోయిన రూపాహరి, నడిపూడి సొసైటీ అధ్యక్షుడు కేశవరపు గణపతి తదితరులు ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి



మొక్కలు నాటుతున్న ప్రిన్సిపాల్ రాజరాజేశ్వరి, లయన్స్ సభ్యులు

పాలకొల్లు సెంట్రల్: పర్యావరణాన్ని రక్షించుకోవాలంటే ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా మొక్కలను నాటాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.రాజరాజేశ్వరి తెలిపారు. బుధవారం స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లయన్స్ క్లబ్ అందించిన 100 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజరాజేశ్వరి మాట్లాడుతూ మొక్కలను నాటడం వల్ల పర్యావరణాన్ని రక్షించుకోవడమే కాకుండా భావితరాల ప్రజలకు మంచి ఆరోగ్యకరమైన, స్వచ్ఛమైన పట్టణ, గ్రామాలను అందించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు డాక్టర్ ఎం.జోగిరెడ్డి, సీహెచ్ సతీష్‌కుమార్, ఎస్.శైలజ, ఎస్.సుబ్బారావు, కె.అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.